# గండిపాళెం ప్రాజెక్టు

## ఉదయగిరి తాలూకాలో పారదలనిచ్చే ప్రాజెక్టులలో మొదటిది

ఈతాలూకా అన్నివిధముల వెనుకబడినది. పారుదల సౌకర్యములులేవు. రైతులు దరిద్రులు అర్ధాన్నముతో జీవించే 110 వేల జనులున్నారు. ఈతాలూకాలో యీప్రాజెక్టు గొప్పది. చాలాకాలము నుంచి విలపడిపోయినది. దీని మరమ్మత్తు విషయము 30 సం॥లుగా ప్రభుత్వవిచారణ జరుగుచున్నది. ప్రస్తుతం గేటపెట్టి పీటిరాటటిగమనించబడుచున్నది. దీని తీర్మానము కొంతకాలంయూపన జరుగునట్లున్నది. దుర్భరమైన యీ కరవుకాలంములో ఉపయోగించేటట్లులేదు.

### ప్రాజెక్టు ఆనకట్ట.

గేటస్థలమునకు పడమర 70 గజముల దూరమున పిల్లాపేటకి రెండువైపులనున్న కొండల మధ్య ఏర్పడియున్న జాతికట్టనమునరించి వెడల్పు $7\frac{1}{2} \times 7\frac{1}{2}$ అడుగు. 120 గజములపొడవు. రెండువైపుల కాల్వలగల ప్రాజెక్టు ఆనకట్టను నిర్మించేవల్ల ప్రస్తుతోపయోగముగా 1 సంవత్సరములోపల యీ 1500 యకరముల ఆహారపైర్లకు చాలినన్ని నీరుగల జలాధారమేర్పడును. త్వరలో పనిజరుగును. 50 వేలకంటె ఎక్కువ ఖర్చుకూడాకాదు. ఒకకాలక ప్రదేశము రక్షించుటకు అవకాశముగలదు.

ప్రాజెక్టు నిర్మాణమునకిది ఏవిధమునను ఆక్షేపణగాని అభ్యంతరముగాని కల్గినదికాదు. పైగా ఉపజలాధారముగా యుండగలదు. ప్రాజెక్టుకు సంబంధములేని సుమారు 30 వదరవుపైర్లలోని నీరు రాగం 2 వాగుల యిందులోచేరును.

కావున జిల్లా యింజనీయరు మొదలగు ప్రభుత్వోద్యోగులు దయవుంచి యీనిర్మాణము జరిగించునట్లు చేయుదురని మనవి.

—అగస్త్యరాజు సుబ్బరాయుడు.

# ఎలక్ట్రిసిటీ కన్సూమర్ల ఘోష

నెల్లూరుజిల్లా ఎలక్ట్రిక్ కన్సూమర్లసంఘ అధ్యక్షులైన వెల్లటూరు చంద్రశేఖరరెడ్డి యం.ఎ. పట్టాభిరామ రెడ్డిగారలు పరిశ్రమల మంత్రిగారిని గత 13 తేది కలిసికొని, నివేదికను సమర్పించినారు. నెల్లూరు పవర్ అండ్ లిమిటెడువారు ప్రజలపట్ల తీసికొంటున్న అక్రమ చార్జీలను గురించి, పవర్ హౌసువారి మ్యానేజిమెంటును గురించి మంత్రిగారికి సాధనముల ద్వారా ఎరుక పరుచబడింది. మంత్రిగారు వెంటనే చర్య తీసికొంటానని వాగ్దానము చేసినారు.

—సి. సి. రెడ్డి

# పింగాణీఫ్యాక్టరీ సమ్మె

నెల్లూరు పింగాణీలో పనిచేస్తున్న 35 మంది కార్మికులు జిల్లా, రాష్ట్ర కాంగ్రెసుసంఘముల సహాయ సానుభూతితో తే 10 నుండి శాంతియుతంగా సమ్మె జరుపుచున్నారు. ప్రభుత్వంవారు మధ్యవర్తిని నియమించినామని తంతిపంపినారు. కాని ఫ్యాక్టరీ లోనికి రానివ్వడంలేదు. జిల్లా ఉద్యోగులు వెంటనే జోక్యంచేసుకొని ప్రభుత్వంవారి ఉత్తరువును అములు జరుపవలెనని యున్నారు.

—సి. సి. రెడ్డి.

# రైతుకు ప్రభుత్వానికి మధ్య దళ్ళాలుండరాదు.

—※—

## నౌపడా ఉప్పుగల్లీ రైతుకూలీ కాంగ్రెసువారి కోరిక.

గత 8 తేది ఉత్తరవిశాఖ జిల్లాలో నౌపడా ఉప్పుగల్లీ రైతుకూలీ కాంగ్రెస్‌మహాసభ జరిగింది. ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డిగారు అధ్యక్షతవహించారు. శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు సభను ప్రారంభించారు. సర్దార్ లచ్చన్న మున్నగు కాంగ్రెసు ప్రముఖులు ఉపన్యసించారు. సభకు వేలమంది రైతులువచ్చి దిగ్విజయంగా జరుపబడింది.

జమీన్‌రైతులకు రక్షణ యివ్వగాలనే ప్రకాశం పంతులను ప్రశంసిస్తూ, జమీన్‌రైతులతోగాటు యినాంరైతులకుగూడ రక్షణ ఒసగాలని, రైతులకు ప్రభుత్వానికిమధ్య మధ్యవర్తులుండరాదని,

ఆదేప్రకారం ఉప్పుపండించే రైతుకు ప్రభుత్వానికిమధ్య పెట్టబడిదారులైన లెక్కలను వుంచకుండా రైతుకు సాగుహక్కు యివ్వాలని,

ఉప్పు మణుగు 0—8—0 లుగా ప్రభుత్వం నిర్ణయించింది. 20 వేలమంది కూలీలు యీ వుప్పు పరిశ్రమమీద ఆధారపడియున్నారు. ధర చాలతక్కువ. కనీసం మణుగు రు 1—4—0 లకు పెంచాలని,

నౌపడాలో క్రొత్తగా పొడిగించబడిన రైలుమార్గమువల్ల సుమారు 5 వేలమంది కూలీలకు కూలిలేక బాధపడుచున్నారు. కాన అది తీసేయాలని,

ఇంకను వారికష్టాల తొలగడానికొనను కొన్ని ముఖ్యమైన తీర్మానాలుచేశారు. —మల్లేశ్వరరెడ్డి.

# ధాన్యంధరలు హెచ్చించాలి

నెల్లూరుజిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశము యీనెల 14 తేది నెల్లూరులో ఎ. సి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. రాష్ట్రరాజకీయ మహాసభకు శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ప్రభుత్వ లెక్ స్థలముల పాలసీని ఖండిస్తూ రాంరెడ్డిన తీర్మానమును దొమ్మా శేషురెడ్డిగారు సవరణ ప్రతిపాదిస్తూ, సవరణలో 25 మంది కూలీలకు తక్కువగల మిల్లులనుమాత్రమే స్థాపించాలని సూచించారు. చర్చలు జరిగినపిమ్మట సవరణతో తీర్మానము అంగీకరించబడినది. హిందూస్థాన్ సేవాదళ్ ఆఫీసర్ల శిక్షణాశిబిరమునకు జిల్లానుండి నలుగురిని మాత్రము పంపాలనుకున్నారు.

గ్రామాదుల్లోని లేవీపద్ధతి రద్దుచేయాలని. ఈ జిల్లా అవసరాలుపోను మిగతా ధాన్యంమాత్రమే ఎగుమతిచేయాలని. ధాన్యం వేరుశనగ వగైరాలకు ధరలు నిర్ణయించుటలో ప్రభుత్వం రైతాంగ ప్రతినిధులను సలహాతీసుకొని, ధరలు హెచ్చించాలని. తీర్మానించిరి.

— రా. మహానంద, కార్యదర్శి

నెల్లూరు డిస్ట్రిక్టు మునసబుకోర్టులో

E. P. No. 498 of 1946

O. S. No. 52 of 1943

వాది (D. H) 2. నిమ్మగడ్డ శ్రీరాములు

ప్రతివాదులు (J. D) 2. A సత్యనారాయణవగైరా

ఈనెంబరు డిక్రీదారీ రాబట్టుకొనుటకుగాను శేట్ చిలుకూరు సుబ్బమ్మ గారికి (Preliminary decree) పెద్యోజులాలా యిల్లు శాశ్వతముగా వారంటు అములులో యాలమునకు వారివల్ల తేబడియున్నందున సదరు యాలము తే 17—3—47 దిన నెల్లూరు డిస్ట్రిక్టు మునసబు కోర్టువారివలన జరుపబడును. ఆస్తి విషయమై తపసీలు కోరినచో కోర్టులో కనుగొనవచ్చునని తెలుపడమైనది.

తి. సంజీవరావు. వారివకీలు





22-2-47 ప్రారంభం

శోభనాచలవారి

గొల్ల-భామ

★ కృష్ణవేణి ★ అంజలీదేవి ★ రఘురామయ్య ★ శిగెం ★ వెల్లంకి ★ రేలంగి ★ చంద్రశేఖర్ ★ నారీమణి ★ కోటిరత్నం ★ నటించినారు.

★

డైరెక్టరు : సి. పుల్లయ్య

★

బెజవాడ — — — — — — — —మారుతీ
గుంటూరు — — — — — — — —రాధాకృష్ణ
రాజమండ్రి — — — — — — — — మినర్వా
కాకినాడ— — — — — — — — మినర్వా
విజయనగరం— — — — — — — పూర్ణ
భీమవరం — — — — — — — — మారుతీ

Distributors Except for MYSORE and NIZAMS

CHAMRIA TALKIE DISTRIBUTORS

MADRAS — BEZWADA — GUNTAKAL — SECMNDERABAD.


Printed and Published by N. V. Rama Naidu, at The Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.